

మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లపై తొర్రూరులోని క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో సమీక్ష చేస్తున్న మంత్రి దయాకర్‌రావు

# రేపు తొర్రూరుకు మంత్రి రామన్న

- 12వేల మందితో భారీగా బైకు ర్యాలీ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- కొడకండ్లలో మినీ టెక్స్‌టైల్ పార్క్, పాలకుర్తిలో 50 పడకల వైద్యశాలకు తొర్రూరులోనే శంకుస్థాపన
- మధ్యాహ్నం 3 గంటలకు భారీ బహిరంగ సభ
- పాలకేంద్రం పక్కన సభాస్థలాన్ని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

తొర్రూరు, అక్టోబర్ 7: రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, చేనేత, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఈ నెల 9వ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మున్సిపల్ కేంద్రానికి విచ్చేస్తున్నారు. తొర్రూరు మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన కలెక్టర్ శశాంకతో కలిసి పాలకేంద్రం పక్కన బహిరంగ సభాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం కేటీఆర్ సభ సక్సెస్ కోసం పార్టీ క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మండల నాయకులతో సమావేశం నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. తొర్రూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలతోపాటు ఇక్కడే కొడకండ్లలో నిర్మించనున్న మినీ టెక్స్‌టైల్ పార్కుకు, పాలకుర్తిలో రూ.17.50కోట్లతో 50 పడకల వైద్యశాలకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు తొర్రూరులో 20వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. అంతకు ముందు 12వేల మందితో తొర్రూరులో భారీ బైకుర్యాలీతో కేటీఆర్ సభాస్థలికి చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు కేటీఆర్ సభకు తరలిరావడానికి సిద్ధంగా ఉన్నా, కేవలం 20వేల మందితోనే సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛలైన ముఖ్య కార్యక్రమాలకు కేటీఆర్ శంకుస్థాపన చేయనున్నారని, ఇది ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నర్సింహారావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పీ సోమేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కమిషనర్ సరస్వతి, నాయకులు దొంగరి శంకర్, కుర్ర శ్రీనివాస్, జైసింగ్‌నాయక్, బిజ్జాల అనిల్, కర్నె నాగరాజు పాల్గొన్నారు.

# విపక్షాలవి గ్యారంటీలేని హామీలు

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు లేవు?
- ప్రతి కార్యకర్తనూ కంటికి రెప్పలా కాపాడుకుంటా..
- 9న తొర్రూరులో కేటీఆర్ సభకు భారీ తరలిరావాలి
- పెద్దవంగరలో 300మందితో భారీగా బైకు ర్యాలీ
- ముఖ్య నేతల సమావేశంలో మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, అక్టోబర్ 7: కాంగ్రెస్ పార్టీవి గ్యారంటీలేని హామీలని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. స్వాతంత్ర్యం అనంతరం తెలంగాణ ప్రాంతాన్ని అనేక పార్టీలు పాలించినా చేసిన అభివృద్ధి శూన్యమని, కాంగ్రెస్, బీజేపీని నమ్మితే అంధకారమేనన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని సాయిగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి పాలనలో నిధుల కోసం గోసపడ్డామని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అడిగిన వెంటనే నిధులిస్తూ అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఒక్కో గ్రామాన్ని సుమారు కోటి రూపాయలతో కనీవిని ఎరగని రీతిలో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీని నమ్మితే నట్టేట మునిగినట్లేనని, రాష్ట్రం నుంచి ఆ పార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రైతులకు మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ కావాలో.. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న బీఆర్‌ఎస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. విభజించి పాలించే కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్, బీజేపీ నేతలను నియోజకవర్గంలో కాలుపెట్టనివొద్దన్నారు. మన కోసం అహర్నిశలు పాటు పడుతున్న సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ నెల 9న తొర్రూరులో మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. పెద్దవంగర మండలం నుంచి 3వేల బైక్‌లతో తొర్రూరుకు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీలోని ప్రతి కార్యకర్తనూ కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఎర్రబెల్లి ట్రస్ట్ సహకారంతో గ్రామాల్లోని కోతులను అడవులకు తరలించేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బొమ్మరబోయిన పద్మ, గుగులోత్ జబ్బర్‌లాల్, మద్దెల రాజు, ఇడబోయిన వెంకన్న, నరేండ్ల సోంరెడ్డి, పనిణర రాజు బీఆర్‌ఎస్‌లో చేరగా, మంత్రి దయాకర్‌రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, రైతుబంధు సమితి మండల సభ్యులు సోమనర్సింహారెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ సోమారెడ్డి, నాయకులు పీ సునీల్‌రెడ్డి, సోమేశ్వర్‌రావు, గోపాల్‌రావు, యాదగిరిరావు, సుదీర్‌కుమార్, శ్రీనివాస్, విజయ్‌పాల్‌రెడ్డి, వెంకన్న, జ్ఞానేశ్వరాచారి, సుధాకర్, లింగమూర్తి, రాము, రాజూయాదవ్, యూత్ నాయకులు హరీశ్, అనుదీప్, యాకన్న, రామ్మూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



పెద్దవంగర : బీఆర్‌ఎస్‌లో చేరిన కాన్వాయిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులతో మంత్రి దయాకర్‌రావు



చిల్పూరు ఆలయంలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

# వైభవంగా బుగులు వెంకన్న వార కల్యాణం

చిల్పూరు, అక్టోబర్ 7: మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి వార కల్యాణం శనివారం ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కన్నులపండువగా కొనసాగించారు. హైదరాబాద్‌కు చెందిన దాతలు అడెపు సునీత-శ్రీనివాస్, సంగీత, వైష్ణవి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు, ఈవో బీ లక్ష్మీప్రసన్న, ఆలయ శాశ్వత దాత మాజీ దేవస్థానం డైరెక్టర్ సంగోజు లక్ష్మీ-మోహన్ దంపతులు, సొసైటీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ చల్లారపు శ్యాంసుందర్‌రెడ్డి, దేవస్థానం డైరెక్టర్లు కుంచాల సంపత్‌రాజ్, గుంపుల రవీందర్‌రెడ్డి, జంగటి కుమారస్వామి, గట్టు చేరాలు, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య, ప్రధాన అర్చకులు బ్రహ్మాణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, విశాల్, రాజశేఖర్, మహేశ్, మల్లికార్జున్, లక్ష్మి పాల్గొన్నారు.

# పంటల కొనుగోలుకు సన్నాహాలు

- ధాన్యం సేకరణకు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- పత్తి కొనుగోలుకు సీసీఐ చర్యలు తీసుకోవాలి
- అధికారులకు కలెక్టర్ శివలింగయ్య ఆదేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

జనగామ చౌరస్తా, అక్టోబర్ 7 : ఈ వానకాలం (2023-24) సీజన్‌కు సంబంధించి ధాన్యం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తిని కొనుగోలు చేయడానికి అవసరమైన కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌తో పాటు మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా అధికారులు, రైస్ మిల్లర్స్‌తో శివలింగయ్య పంట కొనుగోళ్లపై వేర్వేరుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ పత్తి పంటకు రూ.7020 మద్దతు ధర రైతు పొందాలంటే తప్పనిసరిగా రైతు ఆధార్ నంబర్ కలిగి ఉండి సంబంధిత ధృవీకరణ పత్రాలు చూపాలని తెలిపారు. బయోమెట్రిక్ ద్వారా ఆధార్ కార్డు అథెంటిఫికేషన్ చేసుకొని ఉండాలని పేర్కొన్నారు. ఆధార్ నెంబర్ లేకుంటే ఆధార్ నమోదు గుర్తింపు పత్రంతో పాటు పాన్ కార్డు, పాస్ పోర్ట్, ఓటరు గుర్తింపు కార్డు, పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా గెజిటెడ్ అధికారి జారీ చేసిన ఫోటో ఐడెంటిటీ కార్డుతో తప్పనిసరిగా ఆధార్ నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతులందరూ కూడా ఆధార్ కార్డు ప్రామాణికం కావున కార్డు అప్‌డేషన్ చేయించుకోవాలని సూచించారు. ఆధార్ అప్‌డేట్ కలిగి ఉన్న రైతుల పత్తి పంటను మాత్రమే కొనుగోలు చేస్తారన్నారు. కొనుగోలు కేంద్రంకు పత్తిని విక్రయించే సమయంలో నాణ్యత ప్రమాణాలు కలిగిన మాత్రమే తీసుకురావాలని తెలిపారు. పత్తి విక్రయించిన రైతుకు ఆధార్ కార్డు అనుసంధానమై ఉన్న బ్యాంకు ఖాతాలో మాత్రమే డబ్బులు జమ చేస్తారని వంరుగుతుందన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వ నిబంధనల మేరకు ఫైర్ సేఫ్టీ భద్రతతో పాటు రైతులకు కావాల్సిన మౌళిక వసతులను కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ శివలింగయ్య ఆదేశించారు. అదేవిధంగా ఆధార్ అప్‌డేషన్ ప్రామాణికతపై రైతులకు అవగాహన కల్పించే ప్రచార కరపత్రానుశివలింగయ్య ఆవిష్కరించారు.

**ధాన్యం కొనుగోళ్లపై..**

జిల్లాలో వానాకాలం సీజన్‌కు (2023-24) సంబంధించి ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ శివలింగయ్య ఆదేశించారు. జిల్లాలో ఐకేపీ 80, ప్రాథమిక సహకార సొసైటీలు 97 కలిపి మొత్తం 177 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. దీనికి సరిపడా 28 లక్షల గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డీఆర్డీవో వసంత, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఆర్టీవో సింగం శ్రీనివాసరావు, డీసీఎస్‌వో రోజారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్‌రెడ్డి, డీసీవో రాజేందర్‌రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పజ్జూరి జయహరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.